11వ పాఠం జూన్ 5-11

# క్రొత్త నిబంధన గుడారము

సబ్బాతు మధ్యాహ్నము జూన్ 5

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యములు : నిర్గ 25:8; యెష 53:4-12; హెబ్రి 10:4; హెబ్రీ 9:14; 8:1-6; 1 తిమోతి 2:5,6.**

**కంఠతవచనం: "ఈ హేతువు చేత మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధముల నుండి విమోచనము కలుగుటకై ఆయన మరణము పొందినందున, పిలువబడినవారు నిత్యమైన స్వాస్థ్యమును గూర్చిన వాగ్దానమును పొందు నిమిత్తము ఆయన క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైయున్నాడు" (హెబ్రి 9:15).**

చంద్రుడు లేని ఒక రాత్రి సమయములో ఫ్రాంక్ చీకటి కమ్మి ఖాళీగా ఉన్న చిన్న పట్టణపు వీధులలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్ళుచున్నాడు. అతని వెనుక తనను వెంబడిస్తూ ఒక వ్యక్తి నడచి వస్తున్నట్లు అడుగుల చప్పుడు వినిపిస్తున్నాయి. సిరా చల్లితే అంతా నల్లగా మారిపోయినట్లు ఆ ప్రాంతమంతా చీకటి అలుముకొనియున్నది. కొంత సేపటికి అతని వెనుక నడిచి వస్తున్న వ్యక్తి కొంచెము వేగము పెంచి ఫ్రాంక్‌ను అందుకొని "నీవు అచ్చువేయు ఫ్రాంక్‌వు కదా?" అని అడిగాడు. "అవును నేనే, అయితే నేను నీకు ఏవిధముగా తెలుసు?" అని తిరిగి ప్రశ్నించాడు.

ఆ అపరిచితుడు తన మాటలను కొనసాగిస్తూ "నీవు ఎవరివో నాకు తెలియదు. కాని నీ సోదరుడు నాకు చాలా పరిచయస్తుడు, నీవు చీకటిలో నడుచుచున్నను నీ నడక తీరు, నీ ఆకారము, నీ ప్రవర్తన అన్నియు కూడా నీ సహోదరుని నాకు గుర్తు చేస్తున్నందున అతనికి ఒక సహోదరుడున్నాడని చెప్పినందున అతను నీవే అనుకొని నిన్ను పలకరించాను అని ఆ అపరిచితుడు చెప్పి తన మాటలను ముగించాడు".

ఈ కథ ఇశ్రాయేలీయుల యొక్క గుడారపు సేవను గూర్చి ఒక బలమైన సత్యమును బయలుపర్చుచున్నది. ఇశ్రాయేలీయులు చేయుచున్న గుడారపు సేవ ఒక నిజమైన దానికి ఒక ఛాయ లేక నీడ మాత్రమే అని బైబిలు బోధించుచున్నది. అయితే అదొక ఛాయ లేక ఒక ప్రతి రూపమైనప్పటికి భూసంబంధమైన గుడారపు సేవలో ఏ సత్యములకైతే అది ప్రాతినిధ్యం వహించాలో వాటిని స్పష్టముగా ఆ ఛాయ ముందుగా సూచించును లేక కనుపర్చును. ప్రధానముగా క్రీస్తు యొక్క మరణమును గూర్చి మరియు

పరలోకపు గుడారములో ఆయన నిర్వహించే ప్రధాన యాజకుని సేవను అది కనుపరచుచున్నది.

**ఈ వారము పాఠంలోని ముఖ్యాంశములు**

ఒక గుడారమును (పరిశుద్ధ మందిరమును) నిర్మించమని దేవుడు ఇశ్రాయేలీయులను ఎందుకు కోరెను? క్రీస్తు మనకు బదులుగా లేక ప్రత్యామ్నాయ శక్తియైయున్నాడని గుడారము మనకు ఏమి బోధించుచున్నది? మన ప్రతినిధిగా పరలోకములో యేసు ఏమి చేయుచున్నాడు?

– జూన్ 12, సబ్బాతుదినమున ఈ వారము యొక్క పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **జూన్ 6**

**బాంధవ్యములు**

"నా మందిరమును మీ మధ్య ఉంచెదను. మీయందు నా మనస్సు అసహ్యపడదు. నేను మీ మధ్య నడిచెదను. మీకు దేవుడనైయుందును. మీరు నాకు ప్రజలైయుందురు" (లేవి 26:11,12).

అది పాతనిబంధనలోనైన లేక క్రొత్త నిబంధనలోనైన దేవుడు తన ప్రజలతో ఒక సన్నిహితమైన ప్రేమగల బాంధవ్యమును కలిగియుండాలని అపేక్షించుచున్న విషయము విశదమగుచున్నది. వాస్తవానికి అటువంటి బాంధవ్యము ఏర్పడుటకు అవసరమైన నియమములను రూపొందించుటకు నిబంధనలు మౌలికముగా సహాయపడుతున్నాయి.

ఏ సమయములోనైనా లేక ఏ సందర్భములోనైన నిబంధనకు బాంధవ్యము అతి ముఖ్యమైనది. ఒక బాంధవ్యము కొనసాగాలంటే ముఖ్యముగా పాపులైన, పొరపాటులో పడిపోయే, మరియు సందేహించే మానవులకు కలిసి పనిచేయుట, ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుట మరియు తాకుట వంటివి ఎంతైనా అవసరము. ఈ విషయాన్ని తెలిసిన దేవుడు మానవులు పతనమైపోయిన స్థితిలో ఉన్నప్పటికి దేవుడు తనను తాను విశదపరచుకొని, ఉద్దేశపూర్వకముగానే మనము ఆయనతో సంబంధము కలిగి యుండే రీతిలో ఆయనే స్వయముగా బాధ్యతను ముందుగా తీసుకున్నాడు.

**నిర్గమ 25:8 చదువుడి. ఒక పరిశుద్ధ స్థలమును నిర్మించమని ఇశ్రాయేలుకు దేవుడు ఆజ్ఞాపించెనని ఈ వాక్యము వివరించుచున్నది. వారు ఆ పని చేయవలసినదిగా ఏ కారణాలను చూపాడు?**

------------------------------------------------

------------------------------------------------

ఈ ప్రశ్నకు జవాబుగా "ఎందువలన" అనే వేరొక ప్రశ్న ఎదురవుతుంది. తన ప్రజల మధ్యన నివసించాలని దేవుడు ఎందుకు కోరుకొనెను?

పైన నేటి కొరకు ఏర్పాటు చేయబడిన రెండు వాక్యాలలో సత్యము బయలు పర్చబడుచున్నది. మీ మధ్యన నడచెదను లేక నివసించెదను అని దేవుడు పలికిన మాటలను గమనించండి. తరువాత వారంటే ఆయనకు అసహ్యము లేదనియు, వారికి ఆయన దేవుడై ఉంటానని, మరియు వారు ఆయన ప్రజలైయుందురని కూడా ఆయన చెప్పెను (లేవి 26:11,12) ఈ వాక్యాలలో 'బాంధవ్యము' అనే విషయము స్పష్టముగా కనిపిస్తుంది.

**లేవీ 26:11, 12 మరియు నిర్గమ 25:8 పై కొన్ని నిమిషాలు మీ దృష్టిని పెట్టండి. దేవుడు తన ప్రజలతో బాంధవ్యమును కోరుకొనుచున్నట్లు ధృవీకరించే విషయాలను ఒక జాబితాగా వ్రాయండి.**

**"మీ యందు నా మనస్సు అసహ్యపడదు" అనే మాటలను ప్రత్యేకముగా పరిశీలించండి. పతనమైపోయిన మానవులను దేవుడు అంగీకరించుటకు గుడారము (పరిశుద్ధ మందిరమే) ఒక సాధనము కాబోవుచున్నదనుటకు దానిలో ఏముంది? నిబంధనను ఏర్పాటు చేసుకొనుటకు అది ఎందుకంత అవసరము?**

------------------------------------------------

------------------------------------------------

**సోమవారం** **జూన్ 7**

## పాపము, బలులు మరియు ఒప్పదల (హెబ్రీ 9:22)

పాత నిబంధన కాలము నాటి పాపులు జంతు బలులను అర్పించుట ద్వారా వారి పాపము నుండి మరియు పాప దోషము నుండి విముక్తి పొందవచ్చునని దైవ ఏర్పాటు ఒకటి అమలులోకి వచ్చింది. ఇశ్రాయేలీయులు అర్పించవలసిన బలులకు సంబంధించిన వివరాలు లేవి1-7లో వ్రాయబడెను. అనేక రకములైన బలియర్పణలలో, చిందించబడే రక్తము విషయమై కొన్ని జాగ్రత్తలు పాటించవలసియున్నది. వాస్తవానికి బలియర్పణ ఆచారములలో రక్తము ఏకీకరణ చేయగలిగే పాత్ర కలిగియున్నట్లు అర్థము చేసుకొనవచ్చును.

పాపము చేసిన వ్యక్తి నిబంధన బాంధవ్యమును మరియు దానిని క్రమబద్దము చేసే

విషయాలను మీరుట వలన దేవునికి దూరమైపోయిన పరిస్థితులలో తిరిగి దేవునితో సంపూర్ణమైన సహవాసమును పునరుద్దరించుటకు మానవ జాతి వారికి ప్రత్యామ్నాయముగా జంతు బలులను అర్పించవలసియున్నది. పాపము మరియు దోషమునుండి పాపి శుద్ధి చేయబడుటకు జంతు బలియర్పణల ఆచారమును దేవుడు నియమించెను. జంతు బలియర్పణల ఆచారము ద్వారా పాపిశుద్ధి చేయబడుటయేగాక రక్తమును చిలకరించుట ద్వారా వ్యక్తిగత పాపము మరియు దోషమును గుడారమునకు బదిలీ చేయబడుచున్నది. అప్పుడు పాపులను రక్షించగలిగే దేవునితో పశ్చాత్తాపము చెందే పాపికి సంపూర్ణ నిబంధన సహవాసములభిస్తుంది మరియు అన్యోన్య సంబంధము తిరిగి నెలకొల్పబడుతుంది.

**నిన్నటి దినమున నేర్చుకున్న విషయాలను అర్ధము చేసుకొనుటకు పైన ఉదాహరించిన ఈ భావాలు ఏవిధంగా మనకు సహాయపడతాయి?**

---------------------------------------------

---------------------------------------------

**జంతు బలిని అర్పించుటలో ఉన్న ప్రవచన ప్రాధాన్యత ఏమిటి? (యెషయా 53:4-12; హెబ్రీ 10:4)**

---------------------------------------------

---------------------------------------------

"పాత నిబంధన కాలములో జంతుబలులను అర్పించే ఆచారమును దేవుడే విధించియున్నాడు. దాని ద్వారా పాపి తన పాపము నుండి, దోషము విముక్తి చేయబడును. మరణమునకు అర్హుడైన పాపి యొక్క స్థితి మారిపోయి క్షమాపణ పొందినవాడై నిబంధనా సంబంధమైన దైవ మానవ బాంధవ్యము తిరిగి నెలకొల్పబడుతుంది. అయితే ఈ జంతు బలుల ఆచారము భవిష్యత్తులో సంభవించబోయే ప్రవచనమున స్వభావము కలిగియున్నది. ఎట్టి పరిస్థితిలోను ఏ ఒక్క జంతువు మానవుని యొక్క పాపమునకు మరియు దోషమునకు పరిహారము చెల్లించే స్థితి గాని లేక పాపి యొక్క స్థానమును తీసుకొనగలిగే అర్హత గాని సరిపడినంత వాటికి లేదు. ఈ విషయమై పౌలు తన సొంత భాషలో ఈ విధముగా చెప్పాడు. "ఏలయనగా ఎడ్ల యొక్కయు, మేకల యొక్కయు రక్తము పాపములను తీసి వేయుట అసాధ్యము" (హెబ్రి 10:4). ఆ విధముగా భవిష్యత్తులో జరుగబోయే విషయాలకు అనగా దేవుని యొక్క దైవ మానవ సేవకుని

రాకను ముందుగా సూచించే విషయముగా జంతు బలి ఉంది. దైవ మానవ సేవకు ఈ లోక పాపాల నిమిత్తము ప్రత్యామ్నాయ మరణము పొందుటకు రానైయున్నాడని సూచిస్తుంది.

**నీవు పాత నిబంధన కాలములో జీవించిన వ్యక్తిగా పోల్చుకొని, జంతు బలులను గూర్చి ఆలోచించు. పశుగణము సంపదకు మూలమైయుండగా వాటిని అర్పించుట ద్వారా పాపము ఖరీదు గూర్చి ఆ విధానము ఏమి బోధిస్తుంది?**

మంగళవారం జూన్ 8

## ప్రత్యామ్నాయం

"మన తండ్రియైన దేవుని చిత్త ప్రకారము క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్ట కాలములో నుండి విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్ను తాను అప్పగించుకొనెను" (గలతీ 1:4).

ఈ లోక పాపముల నిమిత్తమై యేసుక్రీస్తు తాను చేసిన బలియాగము ద్వారా మరణించెను. అనే విషయము క్రొత్త నిబంధన గ్రంథము యొక్క ప్రధాన అంశములలో ఒకటైయున్నది. రక్షణ ప్రణాళికంతటికి ఈ సత్యము పునాదియైయున్నది. పాప పరిహారార్థమై క్రీస్తు రక్తము చిందించబడెను అనే వేదాంతమును తిరస్కరించినట్లైతే క్రైస్తవ్యము యొక్క గుండెను మరియు ఆత్మను తిరస్కరించినట్లవుతుంది. రక్త రహితమైన సిలువ ఎవరిని రక్షించలేదు. నేటి దినము కొరకు ఏర్పాటు చేయబడిన వాక్యమును ఆధారము చేసుకొని ఈ ప్రశ్నలకు జవాబులివ్వండి.

**మరణించుటకు యేసు ఆయనే స్వచ్ఛందముగా వచ్చాడా? ఎవరి కోసము ఆయన మరణించాడు? ఆయన మరణము దేనిని పూర్తి చేయును?**

"రక్షణ ప్రణాళిక అంతటికి ప్రత్యామ్నాయము అనునది ఒక ప్రధానమైన అంశము. మన పాపాల వలన మరణమునకు పాత్రులమే. మన యెడల ఆయనకున్న ప్రేమను బట్టి మన పాపములనిమిత్తమై క్రీస్తు తనను తాను అప్పగించుకొనెను" (గల 1:4). మనం మరణమునకు అర్హులైయుండగా ఆయన మరణించాడు. పాపుల కొరకు ప్రత్యామ్నాయముగా క్రీస్తు పూర్వస్థితికి చేరుట, స్వతంత్రులగుట, క్షమింపబడుట, పరలోకములో నిత్య జీవము పొందుట, మన నిరీక్షణ వంటి విషయాలన్నియు మన పాపాల నిమిత్తమై యేసు చేసిన కార్యముపై ఆధారపడియున్నది. తన కార్యమును క్రీస్తు

నెరవేర్చని యెడల ఆయనయందు మన విశ్వాసము అర్ధరహితమైపోతుంది. దానికి బదులు ఏ చేప విగ్రహముపై నైనా పెట్టుకొని యుండవచ్చును. రక్షణ కేవలం క్రీస్తు రక్తము ద్వారానే లభించును.

**ఈ వాక్యాలను పరిశీలించండి. మత్తయి 26:28; ఎఫెసి 2:13; హెబ్రి 9:14; మరియు 1పేతురు 1:19. రక్తమును గురించి ఈ వాక్యాలేమి చెపుతున్నాయి. అయితే రక్షణ ప్రణాళికలో రక్తము యొక్క పాత్ర ఏమిటి?**

"నీవు అపనమ్మకముతో బాధపడుతూ అయోగ్యుడవు మరియు పాపివై యున్నందున దేవుడు నిన్ను అంగీకరించడు అనే భయముతో జీవించకూడదు. దానికి బదులు "అవును నాకు తెలుసు నేను ఒక పాపిని. అందుకనే నాకు రక్షకుడు అవసరము. నేను రక్షణను కోరుకొనుటకు నాలో మంచితనముగాని లేక యోగ్యత గాని లేవు కాని ఎటువంటి పాపపు మచ్చలేని లోక పాపమును తీసివేయగలశక్తి గలిగిన దేవుని గొఱ్ఱె పిల్ల రక్తమునకు నేను సమర్పించుకొనుచున్నాను. ఇదే నా యొక్క ప్రార్ధనయైయున్నది" –ఎలెన్ జి వైట్, నేను జీవించుచున్న విశ్వాసము, పుట 100.

**పైన పేర్కొన ఎలెన్ జి వైట్ మాటలను పరిశీలించండి. వాటిని సొంత మాటలలో తిరిగి వ్రాయండి. మీ స్వంత భయాలను బాధలను అందులో పెట్టి మీకివ్వబడిన వాగ్దానములను వ్రాసి పెట్టుకోండి. క్రొత్త నిబంధన రక్తము ద్వారా నీకు కలిగే నిరీక్షణ ఏమిటి?**

**బుధవారం** **జూన్ 9**

## క్రొత్త నిబంధన ప్రధాన యాజకుడు

దేవుడు తన ప్రజలతో నివసించుటకు నిర్మించబడిన భూలోక గుడారము జంతువుల బలియర్పణలకు కేంద్రముగా నున్నది. అయితే ఆ గుడారములో జరిగే సేవలు ఆ జంతువుల యొక్క మరణముతో అంతమైపోవుట లేదు. ఏ జంతువైతే బలియర్పణకు ఏర్పాటు చేయబడినదో ఆ జంతువును బలిగా అర్పించినపుడు పాపి పక్షమున యాజకుడు దాని రక్తమును గుడారపు సేవలో ఉపయోగించేవాడు.

అక్కడ గుడారములో జరిగే ప్రతి సేవ లోకమునకు క్రీస్తు చేయనైయున్న కార్యమునకు కేవలం ఒక ఛాయగా లేక ఒక చిహ్నముగా చేయబడెను. ఒక చిహ్నముగా జంతువు యొక్క మరణములో ఆ సేవ ఏవిధముగా ముగియలేదో మన కొరకు క్రీస్తు యొక్క పరిచర్య

కూడా సిలువపై ఆయన మరణముతో ముగియలేదు.

**హెబ్రి 8:1-6 చదువుడి. ఈ వాక్యములో చెప్పబడిన విషయాలను అర్థము చేసుకొనుటకు దానిని గురించి మనము ఎందుకు తెలుసుకొనవలసియున్నదో దేవునిని అడగండి. తరువాత ఈ వాక్యాలలో ఉన్న దేవుని వర్తమానము ఏమైయున్నదో మీ సొంత వాక్యాలలో వ్రాయండి. క్రొత్త నిబంధన గూర్చి అర్థము చేసుకొనుటకు ఈ వాక్యాలు ఏవిధంగా సహాయపడును?**

---------------------------------------------------

---------------------------------------------------

భూలోక సంబంధమైన గుడారము, దానిలో సేవ, యాజకత్వము మరియు పాతనిబంధన క్రింద జరిగే పరిచర్యవలెనే పరలోకములో కూడా ఒక గుడారము (పరిశుద్ధ మందిరము) పరలోకపు యాజకత్వము మరియు క్రొత్త నిబంధన క్రింద/ పరలోకములో జరిగే సేవ ఉన్నది. అయితే పాతనిబంధన క్రింద ఉన్న ఛాయలు చిహ్నాములు (హెబ్రీ 8:5) క్రొత్త నిబంధనలో అవి యదార్ధమైనవి.

మనకు ప్రత్యామ్నాయముగా నీతి నియమాలు ఎరుగని జంతువు బదులు మనకు పాప రహితుడైన యేసు ఉన్నాడు. జంతు రక్తము బదులు మనకు క్రీస్తు యొక్క రక్తము ఉన్నది. మనుష్యుడు నిర్మించిన గుడారము కన్నా మనకు మనుష్యుడు లేకుండా దేవుడే జమ చేసి స్థాపించిన నిజమైన గుడారము ఉన్నది" (హెబ్రి 8:2). ఒక పాపాత్ముడైన, తప్పులు చేయు మానవ యాజకునికి బదులు మన ప్రధాన యాజకుడుగా మన పక్షమున సేవ చేయుటకు మనకు యేసు ఉన్నాడు. ఇవన్నియు తన మనస్సులో పెట్టుకొని పౌలు ఈ విధముగా ప్రశ్నించుచున్నాడు. ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము?" (హెబ్రి 2:3).

**మన పక్షమున యేసు పాపరహితమైన జీవితమును జీవించెను. మన పక్షాన మరణించెను. ఇపుడు పరలోకములో ఉండి, పరలోకపు గుడారములో మన పక్షమున పరిచర్య చేయుచున్నాడు. మనలను భయంకరమైన పాపము యొక్క చివరి ఫలితముల నుండి రక్షించుట కొరకు ఇదంతయు ఆయన చేసియున్నాడు. మీకు తెలిసినంతవరకు ఆశ్చర్యకరమైన ఈ వార్తను తెలుసుకొనవలసిన వారెవరో మీరు ఆలోచించి అటువంటి వారికి సహాయము అందించుడి.**

గురువారం జూన్ 10

## పరలోకపు పరిచర్య (హెబ్రీ 9:24)

హెబ్రీ 9:24 చదువుడి. ముఖ్యముగా ఏ సందర్భములో అనగా మన పక్షమున అర్పణగా తనను తాను అర్పించుకొని మరణించి పరలోకమునకు ఎత్తబడి పరలోకములో క్రీస్తు చేయుచున్న సేవను గూర్చి ఈ వాక్యము వివరించుచున్నది. అనేక విషయాలు ఇక్కడ చర్చించుకొనవచ్చును గాని ఒక విషయము మీద మన దృష్టి పెట్ట వలసియున్నది. ఆ వాక్యములోని చివరి మాటలు "యిప్పుడు మన కొరకు దేవుని సముఖమందు కనబడుటకు పరలోకమందే ప్రవేశించెను".

దీని భావమేమిటో ఆలోచించండి. మనము పాపాత్ములమైన పతనమైపోయిన మానవులము. ఇప్పుడు గనుక దేవుని యొక్క మహిమను మన కనులారా చూచినచో దాని యొక్క ప్రకాశవంతమైన వెలుగునకు దహించి వేయబడుదుము. మనము ఎంత చెడ్డ వారముగా ఉన్నప్పటికి, దేవుని యొక్క పరిశుద్ధ ఆజ్ఞలను ఘోరముగా మీరినప్పటికి దేవుని సన్నిధిలో మన కొరకు నిలువబడి ఒకరున్నారు. మన పక్షమున దేవుని యెదుట నిలుచుటకు మనకు ఒక ప్రతినిధి ఉన్నాడు. భూమిపై క్రీస్తు జీవించినపుడు ఎంత శ్రమ కలిగియుండో, ఎంతగా క్షమించేవాడో ఎంతగా మనలను అంగీకరించాడో అనే విషయాలను గూర్చి ఆలోచించుము. ఆ క్రీస్తే ఇపుడు మన మధ్యవర్తిగా పరలోకములో ఉన్నాడు.

ఈ శుభవార్తలో వేరొక భాగము కూడా ఉన్నది. యేసు మన పాపాలకు ప్రాయశ్చిత్తమును చెల్లించుటయేగాక, సిలువ చెంత వాటిని తన మీద వేసుకున్నాడు (1పేతురు 2:24) మరియు యిప్పుడు దేవుని సన్నిధిలో పరలోకమునకు మరియు భూమికిని మధ్య మానవజాతికి మరియు దైవత్వమునకు మధ్య ఒక మధ్యవర్తిగా నిలిచియున్నాడు.

ఇక్కడ ఒక పరిపూర్ణమైన భావము దొరుకుతుంది. యేసు దేవుడు గాను మరియు మనుష్యునిగాను (పాపరహితుడైన ఒక పరిపూర్ణ మనిషి) ఇద్దరుగా ఆయన ఒక్కడే మానవ జాతికిని మరియు దేవునికిని మధ్య పాపము కలుగజేసిన ఖాళీని పూడ్చగలవాడు. ముఖ్య విషయమేమంటే వీటన్నింటిలో ఇపుడొక మనిషి వున్నాడు. జీవిస్తున్న మానవుడు అతడు మనకు కలిగే శోధన యందు, భాదలయందు మనతో బాంధవ్యము కలిగి మనకు ప్రతినిధిగా తండ్రి యెదుట ఉన్నాడు (హెబ్రీ 4:14,15).

**"దేవుడొక్కడే. దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే. ఆయన క్రీస్తు యేసను**

**నరుడు. ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్ను తానే సమర్పించుకొనెను. దీనిని గూర్చి సాక్ష్యము యుక్తకాలముల యందు ఇయ్యబడును" (1తిమోతి 2:5,6).**

**యేసు ఏ రెండు పాత్రలను కలిగియున్నట్లు ఈ వాక్యము చెప్పుచున్నది. మరియు ఈ రెండు పాత్రలు భూమియందున్న గుడారపు సేవలో ఉపమానముగా ముందు గానే ఏవిధముగా చూపించబడెను?**

-----------------------------------------------

-----------------------------------------------

పాపులు ఎన్నటికి పరిపూర్ణమైన నీతిని సంపాదించుకొనలేనివారు. ఇప్పుడు క్రొత్తనిబంధన ద్వారా మారుమనస్సు పొందుటద్వారా తండ్రి యెదుట నిలుచుటకు వారి పక్షమున ఒక ప్రతినిధి ఉన్నాడనునది గొప్ప శుభవార్త (హెబ్రి 2:10).

**ఒక సజీవుడైన మానవుడుగా పాపము కలుగజేసే శోధనలను ఎదుర్కొనినవాడై ఇపుడు పరలోకంలో దేవుని యెదుట నిలిచాడు. ఈ విషయము నీకు వ్యక్తిగతముగా ఎట్టి భావమునిస్తుంది? అది నీకెట్టి ప్రోత్సాహమును, నిరీక్షణను కలుగజేస్తుంది?**

**శుక్రవారం** **జూన్ 11**

**అదనపు అధ్యయనము**

తప్పిపోయిన ఒక ఆత్మ కొరకు క్రయధనమును చెల్లించుటకు పరలోకములలో ఉన్న ఉన్నతమైన హోదా కలిగిన దేవదూతకు కూడా అధికారము లేదు. కెరూబులు మరియు సెరూపులకు వారి సృష్టికర్త యిచ్చిన మహిమ ఉన్నది గాని దేవునితో మానవునికి రాజీకుదుర్చుట దేవునితో సమానుడైన ఒక మధ్యవర్తికి మాత్రమే సాధ్యమయ్యే పనియై యుంది. మానవునికి ప్రత్యామ్నాయముగా వచ్చేవాడు అతనికి హామీ ఇచ్చేవాడు మానవుని యొక్క స్వభావము కలిగియుండాలి. మరియు దేవుని యొక్క రాయబారిగా అతనికి దైవ స్వభావము కూడా కలిగియుండాలి. లోకమునకు చూపించుటకు అంతములేనివాడైన దేవునితో సంబంధము కలిగియుండాలి. అతడు దేవునికి, మానవునికి మధ్యవర్తియైయుండాలి" – ఎలెన్ జి వైట్, ఎన్నిక చేయబడిన వర్తమానములు, పుస్తకము 1, పుట 257.

యేసు ఈ విధముగా చెప్పియున్నాడు. మనుష్యుల యెదుట మీరు నన్ను ఒప్పుకొనిన యెడల మిమ్మును గూర్చి దేవుని యెదుటను, పరిశుద్ద దూతలయెదుటను

ఒప్పుకొందును. ఈ భూమి మీద మీరు నాకు సాక్ష్యులైయుందురు. లోకము స్వస్థపర్చబడునట్లు మీ ద్వారా నా కృప ప్రవహించవలసియున్నది. పరలోకములో నేను మీకు ప్రతినిధియైయుంటాను. తండ్రీ నీ నేరములను చూడదు గాని, నా పరిపూర్ణతతో మీరు కప్పబడుదురు కాబట్టి దేవుడు నా పూర్ణతనే చూస్తాడు" –ఎలెన్ జి వైట్ యుగయుగాల అభీష్టము, పుట 357.

**చర్చించుకొనుటకు ప్రశ్నలు :**

1. రోమా 5:2; ఎఫెసి 2:18; ఎఫెసి 3:12 చదువుడి. యేసు ద్వారా తండ్రి యొద్దకు వెళ్ళుటకు మనకున్న ప్రవేశమును గూర్చి ఈ వాక్యాలు ఏమి చెప్పాయి?
2. ఎలెన్ జి వైట్ వ్రాసిన విషయమునుండి మధ్యవర్తి యొక్క పాత్రను గూర్చి ఏవిధంగా వివరిస్తుందో గమనించుడి. దేవుడు మనలను చూచినపుడు మన తప్పిదాలను ఆయన చూడదు గాని క్రీస్తు యొక్క పరిపూర్ణ స్వభావమును మన పక్షాన చూస్తాడు. ఈ విషయమును గూర్చి చర్చించండి.
3. క్రీస్తు పరలోకములో ఉన్న గుడారములో ఉన్నాడు. అయితే ఏమిటి? అనుదిన జీవితములోను దాని అర్ధమేమైయుంది?

**పాఠము యొక్క సారాంశము**

పాతనిబంధన యొక్క బల్యర్పణల ఆచారము క్రొత్త నిబంధనలో మార్పు చేయబడింది. పాపులైన యాజకులు భూమి మీదున్న గుడారపు సేవలో పాపుల కొరకు జంతువులను బలిగా అర్పించుట జరిగేది. అయితే ఇపుడు యేసుక్రీస్తు పరిపూర్ణమైన బలియాగముగా తనను సమర్పించుకొనెను. తద్వారా ఆయన మన పక్షమున పరలోకపు గుడారములో తండ్రి యెదుట నిలబడును. ఇది క్రొత్త నిబంధనకు మరియు దాని ద్వారా వచ్చే వాగ్దానాలకు మూలమవుతుంది.

❖❖❖